క్లుప్తంగా

కుల, ఆదాయ పత్రాలు అవసరం లేదు

ఎర్రుపాలెం/కల్లూరురూరల్: ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు అవసరం లేదని మండల తహసీల్దార్ ఉషాశారద, కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తులకు ఆధార్ కార్డుల్లో ఆంధ్రప్రదేశ్ పేరును మార్చడం, సవరణలు కూడా చేయాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం ఉన్న ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ కాపీలు మాత్రమే సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఎస్‌కె యాఖుబ్ అలీ, ప్రభాకర చౌదరి శివనాయక్, బైర్ల కాంతారావు , శ్రీనాద్, బాజీ, తురాబ్అలీ, గోపాల స్వామి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ సంబురాలు

సత్తుపల్లిరూరల్: సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించటంతో సత్తుపల్లిలో ఆ సంఘం నాయకులు, కార్మికులు సంబురాలు నిర్వహించారు. సింగరేణి కార్యాలయంలో వద్ద బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ, బ్రాంచ్ కార్యాదర్శి సముద్రాల సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్యలు మాట్లాడుతూ.. సింగరేణి పరిరక్షణకు కార్మికులు ఓటును వినియోగించుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ గోదా నర్సింహారావు, దమ్మాలపాటి నర్సింహారావు, భరణి కిషోర్, కాగితం వెంకటేశ్వర్లు, సూర్యప్రకాష్, రామకృష్ణ, యోబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రైల్వే మాస్టర్‌కు వినతి

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలుకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని కోరుతూ గురువారం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యుడు నూతక్కి నర్సింహారావు స్థానిక రైల్వే స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం అందించారు. తెలంగాణ తిరుపతి జమలాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి ఏపీ, తెలంగాణా రాష్ట్రాలతో పాటుగా దూరప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైలుకు హాల్టింగ్ ఉన్నట్లయితే భక్తులకు సౌకర్యం ఉంటుందని తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు దేవరకొండ కోటేశ్వరరావు, పుప్పాల చంద్రమౌళేశ్వరరావు, ఉన్నారు.

ఆర్డీఓకి వినతి

ఎర్రుపాలెం: నాగపూర్ టూ అమరావతి గ్రీన్ ఫీల్డు హైవే భూములకు న్యాయమైన ధరలు చెల్లించాలని కోరుతూ.. రేమిడిచర్ల, పెగళ్లపాడు, ఎర్రుపాలెం గ్రామాల రైతులు గురువారం తహసీల్‌కి వచ్చిన ఆర్డీఓ గణేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఆర్డీఓ స్పందించి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు నూతక్కి నరసింహారావు, బీజేపీ నాయకులు దేవరకొండ కోటేశ్వరావు, పుప్పాల చంద్రమౌళి, రైతులు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

కల్లూరు: మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరంలో 3, 4, 5 తరగతుల ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు ఉన్న పాఠశాలల విద్యార్థులకు డిసెంబర్ 30న కల్లూరు మినీ స్టేడియంలో ఆటల పోటీలు జరగనున్నట్లు ఎంఈఓ దామోదర ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు పసుపులేటి వీరరాఘవయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 50, 300 మీటర్ల పరుగు పందేలు, స్టాండింగ్ లాంగ్‌జంప్ అంశాలు ఉంటాయన్నారు. ఇక్కడ ప్రతిభ చూపి ఎంపికైన క్రీడాకారులను శిక్షణ ఇచ్చి జిల్లా స్థాయిలో జరిగే ఆటల పోటీలకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సహకరించాలని కోరారు.

సంగీతంలో కలకోట యువకుడి ప్రతిభ

బోనకల్: కాదేది సంగీతానికి అనర్హం అంటూ మృదంగం, డోలక్, డప్పు, క్యాషియో లాంటి సంగీత పరికరాలతో సంగీత సరిగమలు పలికిస్తూ అందరి మన్ననలు పొందుతున్నాడు మండలంలోని కలకోట గ్రామానికి చెందిన యంగల సన్నీ. అతడు చిన్ననాటి నుంచే సంగీతం పట్ల మక్కువ చూపుతూ పలు సంగీత సాధనాలపై సరిగమలు పలికిస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. అంతే కాకుండా పలు సినీ ఇండస్ట్రీ షోలలో కూడా పాల్గొన్నాడు. ప్రోత్సాహం ఉంటే అతనిలో ప్రతిభను వెలికితీసి ఉన్నత శిఖరాలకు చేరుకునే అవకాశం ఉంటుంది.

దుప్పట్లు పంపిణీ

వైరా: వైరాలోని 25 మంది నిరుపేద మహిళలకు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని గురువారం జీఎస్‌టీ కోఆర్డినేటర్ దశరథ్ జెల్లా దుప్పట్లను పంపిణీ చేశారు. గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రూ వరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేట్ విజన్ బాధ్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, ఉంద్రూ శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, సుమన్, కె.గోపి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన గ్రామ సభల్లో గురువారం లాంఛనంగా ప్రారంభమైంది. అభయహస్తం దరఖాస్తుల స్వీకరణలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా మండలాల్లోని పలు గ్రామాల్లో అభయహస్తం దరఖాస్తులను, వివిధ సమస్యలపై వచ్చిన పత్రాలను అధికారులు స్వీకరించారు. పలు చోట్ల అధికారులు తనిఖీ చేసి.. దరఖాస్తుదారుల గురించి ఆరా తీసి మాట్లాడారు. దరఖాస్తు స్వీకరణ పారదర్శంగా ఉండాలని, నిర్లక్ష్యంగా ఉంటే కుదరదని సిబ్బందికి సూచించారు. దరఖాస్తుదారులు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు పెట్టాల్సిన అవసరం లేదని, వదంతులను నమ్మొద్దని తెలిపారు. ఆధార్, రేషన్‌కార్డు జిరాక్స్‌లు మాత్రమే సమర్పించాలన్నారు. దరఖాస్తు ఫారం నింపడం రానివారు నియమించిన సిబ్బంది ద్వారా పూర్తి చేయించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. పలువురు లబ్ధిదారులు ప్రజాపాలన సభలపై తమ అభిప్రాయాలను తెలిపారు.


సత్తుపల్లిలో దరఖాస్తులు ఇచ్చేందుకు బారులు తీరిన ప్రజలు

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు మడుపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభను మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత ప్రారంభించారు. అదే విధంగా 4వ వార్డు ఇల్లందులపాడు గ్రామంలో కూడా గ్రామసభ జరిగింది. మధిర మండలంలో బయ్యారం, వెంకటాపురం, సైదల్లిపురం, నక్కలగరుబు గ్రామాల్లో 5 గ్యారంటీ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ గ్రామ సభల్లో ఎటువంటి వివాదాలు జరగకుండా మధిర సీఐ జాటోత్ వసంత్‌కుమార్ ఆధ్వర్యంలో టౌన్ ఎస్సై రాజేష్, రూరల్ ఎస్సై రఫీ పర్యవేక్షించారు.

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో గురువారం గ్రామసభను ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ పరిశీలించి మాట్లాడారు. కాంగ్రెస్ హయంలో ప్రతీ గడపకు ఆరు గ్యారంటీలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు, కౌన్సిలర్ బత్తుల గీత తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి: మండలంలోని పలు గ్రామాలు, మున్సిపాలిటీలోని ప్రజాపాలన వార్డు సభల్లో గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రగమయి పాల్గొని మాట్లాడారు. ఈ సభల్లో దరఖాస్తులు ఇవ్వలేకపోయిన వారు తరువాత మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయాల్లో అందించవచ్చన్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, వైస్ చైర్మన్ సుజలారాణి, కమిషనర్ కె.సుజాత, తహసీల్దార్ యోగీశ్వరరావు, కౌన్సిలర్లు మౌలాలి, రాంబాబు, నాగుల్‌మీరా, ప్రవీణ్, మారుతి సూరిబాబు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలోని పలు గ్రామాల్లో గ్రామపాలన అభయహస్తం దరఖాస్తులను అధికారులు, వివిధ సమస్యలపై వచ్చిన పత్రాలను సేకరించారు. ఖానాపురంలో కలెక్టర్ గౌతమ్, అమ్మపేటలో ఆర్డీఓ గణేష్ దరఖాస్తుల స్వీకరణను పరిశీలించి రశీదులను అందజేశారు. కార్యక్రమంలో సీపీ విష్ణుఎస్ వారియర్, ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి, ఎస్సై నరేష్, తహసీల్దార్ రామారావు, ఎంపీడీఓ అశోక్, ఎంపీఓ సూర్యనారాయణ, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, జెడ్పీటీసీ దుర్గ, రవికుమార్, బాబు, సర్పంచ్‌లు ఉషా, అమరయ్య, భవనేశ్వరి, విజేత పాల్గొన్నారు.

వేంసూరు: మండలంలోని చౌడవరం పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ అశోక్ చక్రవర్తి, తహసీల్దార్ ఎంఏ రాజు, ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ రంజిత్ కుమార్, సర్పంచ్ సద్గుణవతి, మూడు కుమారి, కాంగ్రెస్ నాయకులు సోమిరెడ్డి, నరసింహారావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వైరారూరల్: కొస్తాల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ప్రజల దరఖాస్తులు స్వీకరించి రశీదులను లబ్ధిదారులకు అందజేశారు. అలాలే పుణ్యపురం, గోవిందపురం, స్టేజీపినపాలక పంచాయతీలోనే ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల ప్రత్యేకాధికారి కస్తాల సత్యనారాయణ, ఏసీపీ ఎం.ఏ రెహమాన్, తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు, ఎంపీడీఓ డి.కరుణాకర్‌రెడ్డి, ఎస్సై మేడా ప్రసాద్, సర్పంచు మంచాల జయరావు, ఉపసర్పంచ్ ఈవూరి ఆదిలక్ష్మి, టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, కట్ల సంతోష్, శీలం వెంకటనర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని కండ్రిక, లక్ష్మీపురం, భీమవరం హరిజనవాడ ,రామాపురం గ్రామాల్లో 511 మంది లబ్ధిదారుల దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. మండల స్పెషలాఫీసర్ వేణు మనోహర్ పర్యవేక్షణలో ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, తహసీల్దార్ ఉషాశారద దరఖాస్తులు స్వీకరించారు. మండలాన్ని రెండు టీమ్‌లుగా విభజన చేయగా కండ్రిక, రామాపురం గ్రామాల్లో తహసీల్దార్, భీమవరం హరిజనవాడ, లక్ష్మీపురం గ్రామాల్లో ఎంపీడీఓ శ్రీనివాసరావులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కండ్రికలో దరఖాస్తుల స్వీకరణను ఆర్డీఓ గణేష్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ శిరీష, సర్పంచ్‌లు నాగమణి, రాధమ్మ, గోపాలరావు, విద్యుత్ ఏఈ అనూష, తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: మండలంలోని రాఘవాపురం, తిరుమలాపురం గ్రామసభలను డీఆర్‌డీఓ విద్యాచందన, తిరుమలాపురం, రేపల్లెవాడ గ్రామసభలను ఆర్డీఓ గణేష్ సందర్శించి దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. రాఘవాపురంలో 211, తిరుమలాపురంలో 183, రేపల్లెవాడలో 252, జగన్నాథపురంలో 249 దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణయ్య, గ్రామసర్పంచ్‌లు గోవిందరావు, రమాదేవి, ఝాన్సీ, నాగయ్య, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, హేమ, ప్రజాపాలన మండల ప్రత్యేకాధికారి సతీష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ రమేష్, ఎంపీఓ మల్లెల రవీంద్రప్రసాద్, మండల వ్యవసాయాధికారి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బోనకల్: ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఓ పీడీ విద్యాచందన, ఆర్డీఓ గణేష్ అన్నారు. మండలంలోని రామాపురం,గోవిందాపుర ం(ఏ), నారాయణపురం,లక్ష్మీపురం గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో అధికారులు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అశోక్, తహసీల్దార్ పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: మండలంలో గురువారం గద్దలగూడెం, అంజనాపురం, అన్నవరం, బోడియాతండా పంచాయతీలో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోసు మధు, జెడ్పీటీసీ పోట్ల కవితలు ముఖ్య అతిధులుగా ఆయా గ్రామ సభలకు హాజరయ్యారు. గద్దలగూడెంలో 269 దరఖాస్తులు, అంజనాపురంలో 267, అన్నవరంలో 220, బోడియాతండాలో 205 కుటుంబాల వారు దరఖాస్తు చేసుకున్నారు. ఎంపీడీఓ కె.మహాలక్ష్మి, తహసీల్దార్ ఎండీ తఫజుల్ హుస్సేన్‌ల నేతృత్వంలో రెండు బృందాల మండల స్థాయి అధికారులు దరకాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీఓ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు పుల్లారి వెంకటేశ్వర్లు, ముత్యాల నాగమణి, దేవీ నాగేంద్ర, వాంకుడోత్ బాలాజీ, తనికెళ్ల ఎంపీటీసీ సభ్యుడు కోటేశ్వరరావు, మండల అధికారులు పాల్గొన్నారు.


వైరా: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్


మధిర: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత


కారేపల్లిలో..

కారేపల్లి: మండలంలోని మంగళితండాలో జరిగిన గ్రామసభకు కాంగ్రెస్ రాష్ట మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, తాజుద్దీన్‌లు హాజరై, దరఖాస్తుల తీరుతెన్నులను పరిశీలించారు. దరఖాస్తులు పూర్తి చేయడంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిల్లలమర్రి స్వర్ణ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి: మండలంలోని సూరయ్యబంజర్ తండాతో పాటు బ్రహ్మళకుంట, కర్రాలపాడు, పాత అగ్రహారం గ్రామాల్లో సైతం గ్రామ సభలు నిర్వహించి గ్రామస్తుల నుంచి అధికారులు దరఖాస్తులు సేకరించారు. సూరయ్యబంజర్ తండాలో గురువారం ప్రారంభమైన ప్రజా పాలన గ్రామ సభల్లో భాగంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి హాజరై గ్రామస్తులను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గంటా ప్రతాప్, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, ఎంపీఈఓ వాల్మీకి కిషోర్, జెడ్పీటీసీ మోహన్‌రావు, ఎంపీపీ అలేఖ్య, స్థానిక నాయకులు బీమా పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడలో గురువారం మంగాపురం, రామచంద్రాపురం, అంబేద్కర్ నగర్, కొడవటిమెట్ట గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగాపురం, రామచంద్రాపురం గ్రామాల్లో తహసల్దార్ రవికుమార్ టీమ్ దరఖాస్తులు స్వీకరించగా.. అంబేద్కర్ నగర్, కొడవటిమెట్టలో ఎంపీడీఓ కె.శ్రీదేవి టీమ్ దరఖాస్తులు తీసుకున్నారు. రామచంద్రాపురం ప్రజాపాలన సభకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి హాజరయ్యారు. కొడవటిమెట్ట 239, రామచంద్రాపురం 129, అంబేద్కర్ నగర్ 132, మంగాపురం 194 దరఖాస్తుల వచ్చాయి. కార్యక్రమంలో ఏఓ ఎండి.తాజుద్దీన్, ఏఈలు అశోక్, సింధూ, విద్యుత్ ఏఈలు రాజేష్, సుందర్ కుమార్, ఏపీఎం శ్రీనివాసరావు, ఏపీఓ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.


వైరారూరల్: రశీదు అందిస్తున్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్


పెనుబల్లి: సూరయ్యబంజర్ తండాలో.. ఎమ్మెల్యే మట్టా రాగమయి


తల్లాడ: రామచంద్రాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ రవికుమార్


చింతకాని: రాఘవాపురంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ విద్యాచందన


కొణిజర్ల: అన్నవరంలో..


ఎర్రుపాలెం: కండ్రికలో దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దార్ ఉషాశారద


ముదిగొండ: అమ్మపేటలో దరఖాస్తు రశీదు అందిస్తున్న సర్పంచ్, ఆర్డీఓ గణేష్

ఏ ఇబ్బంది లేదు..



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్దిరోజుల్లోనే ఇలా వార్డు సభలు పెట్టి ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు తీసుకోవటం చాలా సంతోషంగా ఉంది. మాకు ఏ ఇబ్బంది లేకుండా అధికారుల చుట్టూ తిరగకుండానే అప్లికేషన్లు కూడా ఇంటికి వచ్చి ఇచ్చారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్నాను.

– నక్కా సత్తిరాజు, సత్తుపల్లి

ఇంటికే వచ్చి దరఖాస్తు ఇచ్చారు..



ప్రజాపాలన వార్డు సభకు రావాలని ఆహ్వానించి దరఖాస్తును ఇంటికే వచ్చి ఇచ్చారు. మహాలక్ష్మి పథకానికి, విద్యుత్ బిల్లుల రాయితీ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నాను. మహిళలకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకోవటం చాలా సంతోషంగా ఉంది. దరఖాస్తుకు రశీదు కూడా ఇచ్చారు.

– ఎస్‌కే ఫర్హానా, సత్తుపల్లి

ఇంటికోసం దరఖాస్తు చేసుకున్నా..



కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా అమలు చేస్తున్న పథకాలలో మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇంటి, గృహజ్యోతి కోసం ప్రజాపాలన, అభయహస్తం దరఖాస్తు చేసుకున్నా. ఈసారైనా తప్పని సరిగా వస్తాయని ఆశిస్తున్నా. త్వరగా పంపిణీ చేస్తే మంచిది.

– యలమద్ది ధనలక్ష్మి, ఖానాపురం

గ్రామాల్లోనే తీసుకోవడం సంతోషంగా ఉంది..



ప్రజాపాలన గ్రామసభలు గ్రామాల్లోనే నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. ఇబ్బంది లేకుండా ఇక్కడికే వచ్చి దరఖాస్తులు తీసుకుంటున్నారు. దరఖాస్తు చేసుకున్న పథకాలు వచ్చేలా ఈ ప్రభుత్వం చేయాలి. అధికారులు తప్పులు లేకుండా చూడాలి.

– తోట గోపి, మల్లన్నపాలెం

అర్హులందరికీ అమలు చేయాలి..



అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీలు అమలు చేయాలి. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలలో యువ వికాసం, రైతు భరోసా, గృహలక్ష్మి పథకాలకు దరఖాస్తు చేసుకున్నాను. రేషన్ కార్డులో పేర్లు జమ చేయడానికి కూడా దరఖాస్తు చేసుకున్నా. ఈ ప్రభుత్వం అయినా పేదలను ఆదుకుంటుందనే ఆశతో ఉన్నాం.

– ధరావత్ లాలు, బోడియాతండా

అయోధ్య అక్షింతలతో ఊరేగింపు



చింతకాని: అక్షింతలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకొస్తున్న భక్తులు

సత్తుపల్లిటౌన్: అయోధ్య రామమందిరం నుంచి వచ్చిన శ్రీరాముల వారి అక్షింతలను గురువారం స్థానిక కోదండ రామాలయం నుంచి పట్టణంలోని జవహర్‌నగర్‌లోని శ్రీకృష్ణమందిరానికి మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా భక్తులు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో గుంజి వెంకటేశ్వరరావు, మిద్దే రామకృష్ణ, పెంద్ర పాపయ్య, చెన్నారావు, వెంకటేశ్వరరావు, మహేష్, రామారావు పాల్గొన్నారు.

తల్లాడ: అయోధ్యలో శ్రీరాముడు వద్ద నుంచి తలంబ్రాలు గురువారం రంగంబంజరకు చేరుకున్నాయి. రగంబంజరకు చెందిన కొమ్మూరి దర్గయ్య అయోధ్య నుంచి తలంబాలను గురువారం గ్రామానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో శ్రీరాముడు అయోధ్య తలంబ్రాలను కోలాటంతో ఘనస్వాగతం పలికి, ఊరేగించారు. గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేసి రామాలయం వద్దకు తలంబ్రాలు తీసుకెళ్లారు. కార్యక్రమంలో సకుర్తి రామారావు, అనుముల రామారావు, దేవరపల్లి శ్రీను, పగడాల లచ్చిరెడ్డి, మోదెం రామక్రిష్టారెడ్డి, కె.మదు, ధర్మసోత్ దశరద్ నాయక్, జానకి రాములు, అప్పారావు, మల్లయ్య, నరసింహా పాల్గొన్నారు.

చింతకాని: మండలంలోని నాగులవంచ గ్రామానికి అయోధ్య రామాలయానికి సంబంధించి స్వామి అక్షింతలు గురువారం చేరాయి. స్వామి అక్షింతలకు గ్రామానికి చెందిన రామభక్తులు, గ్రామపెద్దలు పెద్దఎత్తున గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి అనంతరం శ్రీ కోదండ రామాలయంలో ఉంచారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, అర్చకులు, రామభక్తులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సైబర్ క్రైమ్ బ్రాంచ్ సీఐ నరసింహారావు

కొణిజర్ల: మండలంలోని విజయ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం సైబర్‌సెక్యూరిటీపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం సైబర్ క్రైమ్ బ్రాంచ్ సీఐ ఏ.నరసింహారావు విద్యార్థులతో మాట్లాడుతూ.. యువత తగు జాగ్రత్తలు తీసుకోక పోవడం వల్లనే సైబర్ నేరాలు ఎక్కువయ్యాయన్నారు. ఆన్‌లైన్‌లో కవ్వింపు చర్యల ద్వారా కొన్ని లింక్‌లు పంపిస్తున్నారని.. క్లిక్ చేయగానే డబ్బులు మాయం అవుతాయన్నారు. ఉచితంగా వచ్చే డబ్బులు కోసం ఆశ పడొద్దన్నారు. తమతో పాటు చుట్టు పక్కల వారికి కూడా అవగాహన కల్పించాలని కోరారు. సైబర్ క్రైమ్‌కు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.జాన్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.చిన్నయ్య, డాక్టర్ శ్రీనివాసరావు, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

నెమలి పుణ్యక్షేత్రం వరకు పాదయాత్ర


పాదయాత్రగా బయలు దేరిన పుల్లయ్య బంజరు వాసులు

కల్లూరురూరల్: లోక కల్యాణం కోసం పుల్లయ్య బంజరు నుంచి నెమలి పుణ్యక్షేత్రం వరకు 40మంది మహిళలు, 15 మంది పురుషులు గురువారం పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా పెదబోయిన నారాయణరావు మాట్లాడుతూ.. 40కిలో మీటర్ల వరకు పాదయాత్రగా బయలు దేరుతున్నట్లు తెలిపారు. నెమలి ఆలయంలో అభిషేకం నిర్వహించటంతో కార్యక్రమం ముగుస్తుందన్నారు. కార్యక్రమంలో గంగవరపు రాంబాబు, కిషోర్, ఝాన్సీ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లోని శ్రీ సాయిబాబా ఆలయాల్లో గురువారం అర్చకులు సాంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. బాబాకి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. పలు గ్రామాలకు చెందిన భక్తులు సాయినాధుడిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ఎర్రుపాలెంలోని ఆలయంలో శీలం సత్యనారాయణరెడ్డి, నారెడ్ల అంకితరెడ్డి, శీలం కృష్ణారెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల వెంకటస్వామి, సుబ్బారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

సత్తుపల్లి/సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మండలంలోని సిద్ధారం గ్రామంలో ఎంపీ బండి పార్థసారధిరెడ్డి, మోరంపూడి ప్రభాకర్ సౌజన్యంతో గురువారం పెద్దమ్మతల్లి ఆలయం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దమ్మతల్లి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అదే విధంగా పట్టణంలోని 4వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ ఆధ్వర్యాన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అభిమానులు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్లను గురువారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాధు విజయలక్ష్మి, ఉపసర్పంచ్ రమేష్, మోరంపూడి ప్రసాద్, సాధు జానకీరాం, వినుకొండ వెంకటేశ్వరరావు, రమేష్, శ్రీను, పెద్దిరాజు, నాగార్జున వెంకటాచారి పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


వైరా: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

వైరా/కల్లూరు/తల్లాడ/సత్తుపల్లిరూరల్/ఎర్రుపాలెం: వైరా, కల్లూరులో, ఎర్రుపాలెంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో గురువారం కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైరాలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కల్లూరులో డాక్టర్ మట్టా దయానంద్, ఎర్రుపాలెంలో కాంగ్రెస్ మండల కమిటీ ఉపాధ్యక్షుడు బండారు నర్సింహారావు కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా తల్లాడ రింగ్‌రోడ్డు సెంటర్లో ఉన్న ఇందిరమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ పార్టీ జెండా ఎగురవేశారు. సత్తుపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, టీపీసీసీ కార్యదర్శి రంగారావు, వెంకటనర్సిరెడ్డి, సీతరాములు, రామారావు, రోశయ్య, బుజ్జి, నాయకులు చందర్‌రావు, సత్యంబాబు, ప్రభాకర్, సత్యనారాయణరెడ్డి, మోహన్ నాయక్, యాకూబ్ అలీ, బాజీ, శివకుమార్ నాయక్, గోపాలస్వామి, కాంతారావు, నగేష్, కిషోర్, గోపిరెడ్డి, శ్రీను, సత్తుపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, వెంకటనారాయణ, శివవేణు, చెన్నారావు, కమల్‌పాషా, అప్పారావు, అప్పారావు, ప్రసాద్, ఐఎన్‌టీయూసీ నాయకులు, ఎంపీపీ శిరీష, నాయకులు ప్రతాపరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లెల లక్ష్మణరావు, వేజండ్ల సాయి, వెంకట్రామిరెడ్డి, రాజీవ్‌గాంధీ, జానీబాషా, నాగిరెడ్డి, పుల్లారావు, ఇస్మాయిల్, వెంకటరత్నం, వెంకటనారాయణ, బాబురావు, ఏడుకొండలు పాల్గొన్నారు.